ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలన్నదే లక్ష్యం




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 358 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 22 డిసెంబర్ 2024

# కువైట్ చేరుకున్న ప్రధాని మోదీ

● భారతీయ సాంప్రదాయంలో ఘన స్వాగతం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన కోసం శనివారం కువైట్ చేరుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశాల నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. కువైట్ చేరుకున్న వెంటనే ప్రవాస భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. అనంతరం కువైట్ సిటీలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి 101 ఏళ్ల మంగళ్ సేన్ హండాను కూడా ప్రధాని మోదీ కలిశారు.ప్రధాని మోదీ కువైట్ రాకతో అక్కడ నివసిస్తున్న ప్రవాసాంధ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రధాని నరేంద్ర మోదీ రాక గర్వించదగిన క్షణం. ఇది భారతీయుల పెద్ద విజయం అంటూ ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేశారు. 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం విశేషం. గతంలో ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. భారతదేశం- కువైట్ మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి. రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటనలో ప్రధానాంశంగా ఉంటుందని భారత అధికారులు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం, రక్షణ సహకార ఒప్పందం కోసం కువైట్‌తో చర్చలు జరుగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది...

- కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు
- సమాజం ఎటువైపు పోతుంది..
- హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి
- హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?
- ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం :
- తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు
- అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,21 (పీసీడబ్ల్యూ న్యూస్):** కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా వివరాలు 2లో



● గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది ● వివిధ కొర్రీలతో రైతులకు ఎగమానం పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర : కేటీఆర్

# రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు..?

**హైదరాబాద్, 21 (పీసీడబ్ల్యూ న్యూస్):**రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు. రైతుభరోసాపై ప్రభుత్వం చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుబంధు రూ. 21,283 కోట్ల దుర్వినియోగం జరిగిందని వివరాలు 2లో

# రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోలేదు

● స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల వెల్లడి



**హైదరాబాద్,21 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. 'మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచాం. భారాస ఏది చెబితే.. అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం. పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే.. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాం' అని తుమ్మల వివరాలు 2లో

# ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

● టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ ● రేవతి కుటుంబాన్ని ఆదుకోని అల్లు అర్జున్ ● ఆ కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం




# కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

- వరుసదాడుల్లో భారీగా మాదకద్రవ్యాల పట్టివేత
- న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల డేగకన్ను




**హైదరాబాద్,21 (పీసీడబ్ల్యూ న్యూస్):** మరికొద్దిరోజుల్లో న్యూఇయర్ రాబోతోండగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. ఇటీవలి కాలంలో వరుసగా డ్రగ్స్ పట్టివేతలు కలకలం రేపుతున్నాయి. అయితే న్యూఇయరే టాగ్గంట్‌గా కొందరు డ్రగ్ ఫెడ్లర్‌లు.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ విని యోగానికి ప్రయత్నిస్తుంటారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుం చి పలు విధాలుగా డ్రగ్స్‌ను నగరానికి వివరాలు 2లో



# అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్

● కేజ్రీని విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారిచేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ జాతీయ వివరాలు 2లో

# రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది

కెటిఆర్‌పై మంత్రి సీతక్క విమర్శలు



# రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోలేదు

(మొదటి పేజీ తరువాయి)

నాగేశ్వరరావు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు 7వరోజు ప్రారంభమయ్యాయి. ఉదయం శాసనసభ ప్రారంభం కాగా స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు. రైతు భరోసా పక్రియపై సభ్యులు సలహాలు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలను సంక్రాంతి పండుగ నాటికి ఖరారు చేసి అనంతరం రైతు భరోసా చెల్లింపులు జరుపుతామని మంత్రి ప్రకటించారు. ఈ చర్చలో భాగంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017-18లో రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి సీజన్‌కు ఎకరాకు రూ.4వేలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని, 2018-19లో ఈ మొత్తాన్ని రూ.5వేలకు పెంచామన్నారు. ఈ పథకంలో పేర్కొన్నట్లు భూమిని సాగుచేసే రైతులకు మాత్రమే ఇవ్వాలని, అయితే ఈ పథకం అమలులో చాలా తేడా ఉందన్నారు. దీనిని సక్రమంగా అమలు చేసేందుకు వివిధ నిధులను నిర్ణయించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. పలువురు నిపుణులు, రైతుల సలహాలు, సూచనలు తీసుకుని ఈ కమిటీ విధివిధానాలను సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం జనవరిలో అమలు చేయాలని భావించిన ఈ పథకానికి సంబంధించి సభలోని సభ్యుల అభిప్రాయాలను కూడా సేకరించి.. వీటన్నింటిని క్రోడీకరించి తుది విధివిధానాలు ఖరారు చేసి ప్రభుత్వం సిద్ధమైంది. రైతు బీమాను సంక్రాంతి నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

- టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ
- రేవతి కుటుంబాన్ని ఆదుకోని అల్లు అర్జున్
- ఆ కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం



**హైదరాబాద్,డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):**సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై విపక్ష ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ప్రస్తావించగా సిఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు.

# ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందే : మండలి చైర్మన్

**హైదరాబాద్,డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** భూభారతి బిల్లుపై స్వల్పకాలిక చర్చ జరుగుతున్నది.భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయని విపక్ష సభ్యులు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఇలాంటి తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చైర్మన్ సూచించారు. అదేవిధంగా ప్రొటోకాల్ అమలులో అలసత్వం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 2024 బిల్లును, తెలంగాణ పంచాయతీ రాజ్ బిల్లును మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ కొనసాగుతున్నది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జూలై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ అప్పటికే అరెస్టు చేయడం వల్ల ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇక సెప్టెంబర్ 13న సీబీఐ కేసులోనూ కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ దక్కడంతో ఆరునెలల పాటు జైలుజీవితం గడిపిన ఆయన చివరికి సెప్టెంబర్ 14వ తేదీన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులోనే ఈడీ మరోసారి కేజ్రీవాల్‌ను విచారించేందుకు సిద్ధమవుతోంది.

# పుష్ప-2 ఘటన ఎంతో కలిచివేసింది...

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంకా అక్కడే ఉంటే మరింత ప్రమాదం జరుగుతుందని సినీహీరో అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు ఇప్పటికే ఒకరు చనిపోయారు, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని చెప్పినా కూడా వెళ్లకుండా ఉండటంతో మీరు ఇక్కడే ఉంటే అరెస్టు చేయాల్సి వస్తుందని అనడంతో అప్పుడు వెళ్లిపోయారన్నారు. అది కూడా వెళ్లే సమయంలో ఓపెన్‌టాప్ జీపులో చేతులు బయటకు ఊపుతూ కనీసం ఎవరూ చనిపోయారు, ఎవరూ గాయాలు పాలయ్యారు అని చూడకుండా ఉండటం ఎంత వరకు సబబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రమాదంలో గాయపడిన బాబు పరిస్థితి ఆందోళన కరంగా ఉందని కనీసం సినీ పెద్దలు కానీ, రాజకీయ ప్రముఖులు కానీ వెళ్ల లేదని ఇదా అధ్యక్ష మానవత్వం అంటే అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జైలులో ఉన్నందుకు అల్లుఅర్జున్‌కు పదుల సంఖ్యలో పరామర్శలు, ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని, అల్లుఅర్జున్ ఏమైనా గాయపడ్డారా..? ఏమైనా జరిగిందా..? అని నిలదీశారు. ఒక్క రోజు జైలులో ఉంటేనే మీకు అలా ఉంటే అక్కడ ఒకరి ప్రాణం పోవటంతో, ఏమీన తెలియని చిన్నారి కోమాలోకి వెళ్లిపోతే బాధ కలగదా అని అన్నారు. అల్లుఅర్జున్‌ను కావాలనే ప్రభుత్వం అరెస్టు చేసిందని పదేళ్లు పాలించిన ఒక నాయకుడు ట్విటర్‌లో ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడుతున్నారని, సమాజం ఎటువైపు పోతుందని ఆయనకు కనీస మానవత్వం కూడా లేదా అని ప్రశ్నించారు. అదే మన ఇంట్లో ఇలాంటి ఘటన జరిగితే మనం ఊరుకుంటామా అని అన్నారు. మరీ అలాంటప్పుడు సినీ హీరోలను అరెస్టు చేయవద్దని ఏమైనా చట్టాలు ఉన్నాయా.. లేకపోతే చేయండి అధ్యక్షా.. అలానే చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఒకింత అసహానానికి లోనయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన చట్టం ప్రకారం పోలీసులు నడుచుకుంటారని వారు రాజకీయ నాయకులా.. సినీ హీరోలా అని చూడరని అన్నారు. నిజంగా హీరోలంటే తెరపైన కాదు.. నిజజీవితంలో ఎలా ఉండాలో చూపిస్తే వారిని ప్రేమిస్తే అభిమానులకు మేలు జరుగుతుందని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా అర్థంపర్థంలేని కామెంట్లు చేయకుండా కనీస మానవత్వాన్ని చాటుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

**ఇలాంటి ఘటనలు ఎవరూ హర్షించరు : అక్బరుద్దీన్ ...** సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను మానవత్వం ఉన్న ఎవరూ హర్షించరని, దానికి బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అన్నారు. మనకు పిల్లలు ఉన్నారని, ఇలాంటి ఘటనను తీవ్రంగా వ్యతిరేకించాల్సిందేనని అన్నారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు చెప్పారు. సినీ ప్రముఖులు కూడా ఆ బాలుడిని పరామర్శించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇంకా ఘటనకు బాధ్యులైన వారికే సానుభూతి పలకడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ఎటువంటి సందేహాలు అవసరం లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు..?

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి తుమ్మల చెప్పారని, 2019-20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలని మంత్రే చెప్పారని గుర్తు చేశారు. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలు అని మీరు ఇచ్చిన నివేదికలో ఉందని, రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం 2 కోట్ల ఎకరాలకు పెరిగిందన్నారు.నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారన్నారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక పత్తి 45 లక్షల ఎకరాల్లో పండుతుందని, ఈ పంట కాలం 8 నెలలు, మరి పత్తి రైతుకు ఒకటే పంటకు ఇస్తారా..? రెండు పంటలకు ఇస్తారా..? అలాగే కంది పంట కాలం కూడా 8 నెలలు.. కాబట్టి కంది పంటకు ఒకటే సారి ఇస్తారా..? రెండు సార్లు ఇస్తారా..? లేదా అనేది చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల ఎందుకు ప్రస్తావించారని నిలదీశారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకం అయితే.. 25 శాతం మంది రైతులకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు పాటించమని మంత్రి తుమ్మల చెబుతున్నారని, మరి ఉన్నది ఉన్నట్టు ఇచ్చేందుకు రైతుబంధుపై చర్చ ఎందుకు..? రైతుబంధుకు కోతలు పెట్టం అనుకుంటే ఎందుకీ చర్చ. కంది, పత్తి 8 నెలల పంట. పామాయిల్ పంటను విపరీతంగా ప్రోత్సహించామన్నారు. పామాయిల్ పంటకు, మామిడి తోటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇవ్వరా..? రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో మూడు పంటలు సాగు చేసే వారు ఉన్నారన్నారు. మరి మూడు పంటలకు రైతుభరోసా ఇస్తారా..? ఇదే శాసనసభలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడో పంటకు ఎందుకు ఇవ్వరు అని మా ప్రభుత్వాన్ని నిలదీశారు. కాబట్టి మూడో పంటకు రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? అనే దానిపై స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువచ్చేందుకు యత్నించారు. అయితే వారి చర్యలను పోలీసులు ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ వచ్చారు. డ్రగ్స్ సరఫరాపై గత కొద్దిరోజులుగా నిఘా పెట్టిన పోలీసులు.. పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. డ్రగ్స్‌తో పాటు గంజాయి, హెరాయిన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఇదిలా ఉండగా.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ అంశంపై నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకలు సందర్భంగా డ్రగ్స్‌పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. కొత్త సంవత్సరాన్ని ఎంతో ఘనంగా ఆహ్వానించేందుకు ఎన్నో ఈవెంట్లు చేస్తుంటారు. న్యూఇయర్ వేడుకలను ఎంతో గ్రాండ్‌గా నిర్వహిస్తుంటారు. పెద్ద పెద్ద ఈవెంట్లను ఏర్పాటు చేస్తుంటారు.లోకల్ పోలీసులతో కోఆర్డినేట్ చేసుకుంటూ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గత 15 రోజుల్లో నాలుగున్నర కోట్ల డ్రగ్స్‌ను పట్టుకున్నామని.. 266 డాగ్స్‌తో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేశామని చెప్పారు. 100 మీటర్ల దూరంలో ఓ ఇంటిపై పెంచుతున్న గంజాయి మొక్కలను కూడా డాగ్స్ గుర్తించాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను మన రాష్ట్రంలోకి రావడానికి ముందే అడ్డుకోగలుగుతున్నామని తెలిపారు. గత 15 రోజుల కాలంలో 641 కిలోల గంజాయి, 15 కిలోల గంజాయి చా÷-లకెట్లు, 1600 గ్రాముల హాష్ ఆయిల్, 1383 గ్రాముల ఎండిఎంఏ, 1000 గ్రాముల ఓపీఎం చరాస్, 53 గ్రాముల పాపిష్ట ను పట్టుకున్నామని తెలిపారు. 44 గ్రాముల హెరాయిన్‌తో పాటు 148 కేసులను రిజిస్టర్ చేసి 315 మంది నేరస్తులను అరెస్ట్ చేశామని చెప్పారు. అలాగే ఈవెంట్ ఆర్గనైజర్లు డీజే ప్లేయర్ల ట్రాక్ రికార్డు చెక్ చేసుకోవాలన్నారు. ఈవెంట్లలో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య హెచ్చరించారు. మరోవైపు సంగారెడ్డి జిల్లాలో భారీగా నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. దీనిపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ మీడియాతో మాట్లాడుతూ.. టీజీఎన్ఏబీ, సంగారెడ్డి పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని.. సుమారు 70 లక్షల విలువచేసే నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారని తెలిపారు. మహమ్మద్ సలీం, ముఖేష్ దుబే అనే ఇద్దరు డ్రగ్ ఫెడ్లర్స్‌ను అరెస్ట్ చేశారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కస్టమర్లకు డ్రగ్స్ సప్లై చేయడానికి నిందితులు వచ్చారని.. షేక్ అమీర్ అనే వ్యక్తికి 1000 గ్రాముల డ్రగ్స్‌ను అమ్మేందుకు ప్రయత్నం చేశారన్నారు. పక్కా సమాచారంతో ఇస్నాపూర్ వద్ద నిందితులను అరెస్టు చేశామన్నారు. ఢిల్లీలో ఉంటున్న నైజీరియన్‌లు జెమ్మి జెన్నీ అనే వ్యక్తులు వద్ద నుంచి నిందుతులు డ్రగ్స్ కొనుగోలు చేశారన్నారు. ముంబైకి చెందిన మరో వ్యక్తి రైస్ కాన్ అనే వ్యక్తి కూడా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చి అమ్ముతున్నాడని నేరస్తులు తెలిపారన్నారు. నిందితులు వద్ద నుంచి కిలో ఎండిఎంఏ డ్రగ్స్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడ్డ నిందితులపై గతంలో డ్రగ్స్ కేసులు ఉన్నాయన్నారు. ప్రజారవాణా మార్గం ద్వారా నిందితులు డ్రగ్స్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని తెలిపారు. ఢిల్లీలో కిలో వెయ్యి రూపాయలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అత్యధిక ధరకు అమ్ముతున్నారన్నారు. వినియోగదారులను గుర్తించి వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ స్పష్టంచేశారు.

# రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర మీది

- కెటిఆర్‌పై మంత్రి సీతక్క విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. అసెంబ్లీలో రైతు బంధుపై చర్చ సందర్భంగా కౌలు రైతులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అ÷-దదె ఇంట్లో ఉంటున్న వ్యక్తి యజమాని అయితే కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలి.. కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నాడు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమ ప్రేమను చాటుకుంటున్నారని ఆమె అన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ రైతు బంధు ఇవ్వలేదని, పట్టా బంధు, పట్టా ఉన్నవారికే రైతుబంధు ఇచ్చారని, కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు పట్టా అందలేదని ఆమె అన్నారు. రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని, అయితే ఇది రుణమాఫీ కాదని, వడ్డీ మాఫీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. రుణమాఫీ పేరుతో ఆ రోజు పెట్టిన నిబంధనల వల్ల నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీలో కొందరికి అర్హత లేదన్న మాట వాస్తవమేనని ఆమె అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు అన్నీ చేశామని, ఇంకా రూ.30 వేల కోట్ల రుణమాఫీ ఎందుకు పెండింగ్ లో ఉందో కేటీఆర్ చెప్పాలన్నారు. భూమి లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.కి గ్యాస్ ఇచ్చింది. 500, మరియు రూ. ఇవ్వబోతోంది. భరోసా కింద 12వేలు, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో భూమిలేని పేదలకు ఏం ఇచ్చారో మంత్రి సీతక్క చెప్పాలని డిమాండ్ చేశారు.



# శాసన సభ పదినిమిషాల ఆలస్యాన్ని తప్పుబట్టిన హరీశ్‌రావు

- గత ప్రభుత్వంలో ఏనాడూ ఇలా జరగలేదు

**హైదరాబాద్,డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** గత ప్రభుత్వం హయాంలో ఏనాడూ శాసన సమావేశాలు ఆలస్యంగా ప్రారంభం కాలేదని, ప్రజాప్రతినిధులే సభా నిబంధనలు పాటించకుంటే ఎలా అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. సమయం 10:10 కావొచ్చింది. ఈ సెషన్‌లో ఏ ఒక్క రోజు కూడా అసెంబ్లీ పది అంటే పది గంటలకు ప్రారంభం కాలేదు. మీరు లాస్ట్ సెషన్ చూడండి.. పదేండ్లు సభ నడిపితే.. పది అంటే పది గంటలకు కచ్చితంగా ఠంచన్‌గా సభ నడిపాం. సభ సమయ పాలన పాటించడం ముఖ్యం. ప్రతి రోజు ఈ సెషన్‌లో 5, 10, 15 నిమిషాలు ఆలస్యంగా సభ ప్రారంభం కావడం కరెక్ట్ కాదు. సభ అందరికీ ఆదర్శంగా ఉండాలి. మనమే ఇలా ఆలస్యంగా నడపడం కరెక్ట్ కాదని మనవి చేస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు.



# ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలన్నదే లక్ష్యం

- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** పల్లెల నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ టోర్నమెంట్ ను నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ – 2024 ముగింపు, బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీ డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపీ కావ్య మాట్లాడుతూ.. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, యువత సోషల్ మీడియా, ఇతర వ్యాసనాలకు బానిసలు కాకుండా క్రీడాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రయత్నించి ఓడిపోవచ్చు కానీ... ప్రయత్నించకుండా ఓడిపోకూడదని అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అప్పుడే మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటామని తెలిపారు. ముఖ్యంగా బాలికలు క్రీడాలలో రాణించాలంటే మంచి న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం చాలా మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని కావున ప్రతీ ఒక్కరూ మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తోందని అందులో భాగంగానే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించిందని తెలిపారు. రానున్న రోజులలో ఏసియా గేమ్స్, ఒలంపిక్స్ పోటీలలో అత్యధిక పథకాలు సాధించేందుకు గ్రామ స్థాయిలో ఉత్తమ క్రీడాకారులను గుర్తించి వారికీ అన్ని రకాల వసతులు కల్పించి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పిల్లలందరికి చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం కావాలని ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని తెలిపారు. ఇప్పుడు జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని అన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడాలలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివునిపల్లిలో అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. మీ అందరి ఆశీర్వాదం, ఆ ప్రభు దీవెనలతోనే ఎంపీగా మీ ముందు ఉన్నానని, మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. దేశంలో క్రిస్టియన్లపై బీజేపీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. మణిపూర్ మైనారిటీలపై జరుగుతున్న దాడులుపై కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహారిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు, మహిళలు అని చూడకుండా దాడులకు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఉండే క్రిస్టియన్ల దాడులు చేస్తున్నారని, దేశంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు జరగకూడదని, దేశంలో ఒక్కరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ని అవమానించడం సిగ్గు చేటని, మన జీవితాలను నాశనం చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, క్రిస్టియన్ సోదర, సోదరి మనులకు మరోసారి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, క్రిస్టియన్ మత పెద్దలు, పాస్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ప్రధాన ఉపాధ్యాయులు

**కురవి, డిసెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** గణిత దినోత్సవ సందర్భంగా కురవి ఉన్నత పాఠశాలలో ముందస్తుగా అనగా శనివారం రోజున శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ వహీద్, ఉపాధ్యాయులు అంతా కలిసి చిత్రపటాన్నీ పూలమాలతో సత్కరించారు. తదనంతరం విద్యార్థులు పాఠశాలలో పనిచేయుచున్న ఇద్దరు గణిత ఉపాధ్యాయులు అయిన గుండోజు నరసింహ చారి, బొంగాని మల్లికార్జున్ రావు లను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అంతా పాల్గొన్నారు.



# బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి

- ఏ పాఠశాలకైనా విద్యార్థులే పునాది
- మనకు చదువు నేర్పిన పాఠశాలకు మనము ఎదో ఒకటి చేయాలి
- గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్స్ పాల్గొన్న పూర్వ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాల్యం అంటేనే ఒక మధుర స్మృతి అని, అలాంటి బాల్యన్ని గుర్తు చేసుకునే అవకాశం రావడం అదృష్టమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం కునూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, జఫర్ గడ్ మండలం కునూరు గ్రామ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కలిసి నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ముందుగా ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏ పాఠశాల నిలబడాలన్నా విద్యార్థులే పునాది అని తెలిపారు. మనకు చదువు, సంస్కారం, జ్ఞానాన్ని నేర్పిన పాఠశాలకు తిరిగి మనం ఎదో ఒకటి ఇవ్వాలని అన్నారు. అందుకు డబ్బులే ఇవ్వాల్సిన అవసరం లేదని, ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు నెల ఒక రోజు పాఠశాలకు వచ్చి మీ అనుభవాలను విద్యార్థులతో పంచుకోవాలని తెలిపారు. అప్పుడే మీరు విద్యార్థులకు ఇన్సిపిరేషన్ గా నిలుస్తారని పేర్కొన్నారు. ఇంత గొప్పగా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించిన కమిటీ సభ్యులకు, పూర్వ విద్యార్థులకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి!



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణుకంట్ల శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం కొండా దంపతుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగర ప్రీతం ఆదేశాల మేరకు పార్లమెంట్ సాక్షిగా.., కేంద్ర హెూంశాఖ మంత్రి బిజెపి నాయకులు అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను ఉప సంహరించుకొని, అంబేద్కర్ విగ్రహం వద్ద వారి పాదాలకు నమస్కారం చేసి తన పదవికి రాజీనామా చేస్తూ భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణుకంట్ల శివకుమార్ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్ను వివేక్, బొబ్బిలి, బొట్ల ప్రసాద్, కలకోట్ల యాకూబ్, వెంకటాద్రి. 41వ డివిజన్ అధ్యక్షుడు సన్నీ, దాసరి రాజేష్, కేశాపాక రాజేష్ బాబు, వరంగల్ తూర్పు ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ కలిగి ఉండాలి

- పాస్టర్లకు దుస్తులు పంపిణి చేసిన ఏం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం క్రిస్టమస్ పండుగను ను పురస్కరించుకొని ప్రజాభవన్ లో శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో ఉన్న పాస్టర్లకు దుస్తులు పంపిణి చేసారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రకమైన మత విద్వేషాలు, కొట్లాటలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, మతాలను సమానంగా గౌరవించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం, అన్ని పండుగలకు సమాన గుర్తింపు లభించాలన్నదే తమ అభిమతమన్నారు. దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖ సంతోశంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్టమస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు. ఆ క్రీస్తు దేవేనలు ఎల్లపుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకొంటూ మరొకసారి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు కార్యదర్శి ఎం.పి. ఆనంద్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.వి. రాజు, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకృష్ణ, జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్కుమార్, నాయకులు హన్మకొండ కాలబ్, బిషప్ లు డాక్టర్ జోహన్ మార్కండయ్య, డాక్టర్ నిరంజన్ బాబు, డాక్టర్ ఐజాగ్, డాక్టర్ కొర్విన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**రామడుగు/గంగాధర డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గంగాధర మండలంమధురానగర్ జాతీయ ప్రధాన రహదారి చౌరస్తాలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారి చౌరస్తాకు వచ్చినవాళ్లు ట్రాఫిక్ సమస్యతోఇబ్బంది పడుతున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులను గురించి దీంతో స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మధురానగర్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సిపి అభిషేక్ మహంతితో ఫోనులో మాట్లాడారు. చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా పోలీస్ కానిస్టేబుల్ను ఏర్పాటుచేస్తామనిసీపీఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గత నాలుగు రోజులుగా గంగాధర చౌరస్తాలో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ ని ఏర్పాటు చేసి నియంత్రిస్తున్నారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కలిసి చౌరస్తాలో రోడ్డు పక్కన ఆక్రమనలను తొలగించారు. చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యను తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధితులకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేద బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అండగా నిలుస్తున్నాయని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ పట్టణంలోని సుడా కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎంతో మందికి చేయూతగా మారి వైద్య ఖర్చుల భారం తగ్గిస్తుందని అన్నారు.

# సబ్ జైలులో మెడికల్ క్యాంపు



**పరకాల, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణములో గల సబ్ జైలు లో ఉచిత వైద్య శిబిరం ను నేడు నిర్వహించడం జరిగింది.. స్థానిక రాయపర్తి పి హెచ్ సి డాక్టర్ కొక్కొండ దివ్య ఆధ్వర్యంలో సబ్ జైలు లో గల ఖైదీలకు వైద్య పరీక్షలు జరిపి చికిత్స అందచేశారు. ఈ శిబిరం లో 60 మందికి పరీక్షలు చేయడం జరిగింది. బ్లడ్ టెస్ట్ లు, డైభేటీస్ టెస్ట్, కోలేస్ట్రోల్ టెస్ట్ లు కంప్లిట్ బ్లడ్ పిక్చర్ టెస్ట్ చేయడం జరిగింది. ఈ క్యాంపు ను స్థానిక సబ్ జైలు సూపర్ఇంటెండెంట్ ప్రభాకర్ రెడ్డి ఏర్పాటు తో నిర్వహించడం జరిగింది. ఇలాంటి క్యాంపు తరచు నిర్వహిస్తామని డాక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ల్యాబ్ టెక్నిషన్ సంపత్, హెల్త్ అసిస్టెంట్ లు వేణుగోపాల్, విద్యాసాగర్ మరియు ఏ ఎన్ ఎం సునీత పాల్గొన్నారు.



# మేము సైతం యువసేన ఫౌండేషన్ నిర్వాహకురాలు చక్కిలం స్వప్న ఆధ్వర్యంలో...





**గంగాధర, డిసెంబర్ 21 (పీసీడబ్ల్యు న్యూస్):** ఈరోజు కరీంనగర్ గంజి హైస్కూల్లో వరల్డ్ మెడిటేషన్ డే సందర్భంగా మరియు మ్యాథమెటిక్స్ డే సందర్భంగా స్కూల్లో చదువుకునే పిల్లలకు కాచం దీప్తి ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ కార్యక్రమం మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ మరియు సంస్థ నిర్వాహకురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ మరియు దాత కాచం దీప్తి పాల్గొనడం జరిగింది. పిల్లలకు మెడిటేషన్ చేయడం వల్ల కలిగే లాభాలు, పిల్లలకు ఉపయోగపడే కొన్ని సందేశాలు న్యూట్రిషన్ మెడిటేషన్ డాక్టర్ దీప్తి చెప్పడం కూడా జరిగింది.

# బ్రిలియంట్ మాడల్ స్కూల్‌లో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మ దినోత్సవం



**రామడుగు,డిసెంబర్21(పిసిడబ్ల్యున్యూస్):** రామడుగులోని బ్రిలియంట్ మాడల్ స్కూల్‌లో ఘనంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మ దినోత్సవం సందర్భముగా మ్యాథ్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు అందరూ మ్యాథ్స్ ప్రాజెక్ట్స్ ఎన్నో రెడీ చేసి పిల్లలందరికీ అర్థమయ్యేలా ప్రాజెక్ట్స్ ఉపయోగం గురించి వివరించారు .మన నిత్య జీవితంలో మ్యాథ్స్ గొప్పతనం గురించి ఎన్నో స్కిట్స్ చేశారు. ప్రాజెక్ట్స్ రెడీచేసినవిద్యార్థులుఅందరికీ పాఠశాల కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ బహుమతులను ప్రదానం చేశారు.

# ఘన్ముకుల మోడల్ స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు...



**వీణవంక, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా ఘన్ముక్ల మోడల్ స్కూల్ విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించడం జరిగింది .అదేవిధంగా విద్యార్థులకు మ్యాథ్స్ పై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో గెలుపొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కిషన్ దాస్, హలీమాబీ , సందీప్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# "బాధితులకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు"...

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..

**కరీంనగర్, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోమంది పేదలకు చేయూతగా మారి, వారికి వైద్య ఖర్చుల భారం తగ్గుతోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. వివిధ కారణాలతో అనారోగ్యాల బారిన పడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు సుడా కార్యాలయంలో చెక్కులను అందజేశారు.



# బలహీనుల హక్కుల కోసం పోరాడుతున్న సిపిఐ 99 ఏళ్ల వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



**కురవి, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** బలహీనుల హక్కుల కోసం, అసమానతలు లేని భారత్ నిర్మాణమే ధ్యేయంగా పోరాడుతున్న సిపిఐ 99 ఏళ్ల వార్షికోత్సవాలను ఈనెల 26న జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు సిపిఐ డోర్నకల్ మండల కార్యవర్గ సమావేశం పట్టణ కేంద్రంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఈ దేశంలో సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి, శ్రామిక వర్గానికి హక్కులు సాధించిన ఘన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని, కార్మిక కర్షకుల రక్షణ కోసం, నిర్మాణాత్మకమైన పోరాటాలు కొనసాగించే ప్రశ్నించే గొంతుకలైన కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఈనెల 26న పార్టీ 99 వ వార్షికోత్సవాల సందర్భంగా గ్రామ గ్రామాన సిపిఐ శ్రేణులు ఎర్రజండాలను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి తురక రమేష్, కే ప్రబేష్, జన్ను స్వామి, రవి, బైస దుర్గారావు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లామీయ ధార్మిక, ఆధ్యాత్మిక రంగంలో జర్నలిస్ట్ ఎండి రఫీ సేవలు అభినందనీయం..

- జర్నలిస్ట్ రఫీని సన్మానించిన ఆధ్యాత్మిక ధార్మిక పండితుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్



**కరీంనగర్, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఇటీవలే ఎల్ఎండి కాలనీలో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని, శనివారం నగరంలోని హుస్సేనీపురాలోని మదర్సా ఇస్లాహిల్ బనాత్ లో మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామీయా ధార్మిక పండితుడు, మౌలాన, ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియోద్దీన్, కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ...ఎండి రఫీ జర్నలిజం రంగంలో మాత్రమే కాకుండా ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారని, ఇస్లామీయ ధార్మిక సేవలో గత 20 సంవత్సరాలుగా విశేషంగా సేవలందించారని, ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగం అన్ని వర్గాల గొంతుకగా పనిచేయాలని, చట్టసభల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేరవేసి, వారం దరికీ సమన్యాయం చేకూరే విధంగా అందరికీ సమాన హక్కులు పొందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో ఉపాధ్యక్షుడు అహ్మద్ హిష్జి, ప్రధాన కార్యదర్శి కలీమ్ షరీఫ్, సభ్యులు అబ్దుల్ రాఫె, హాఫీజ్ అబ్దుల్ హమీద్, ఆమెర్ షూజ మస్జిద్ ఇమాం ముఫ్తి ముసేబ్ తదితరులు ఉన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి.!

- షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు పసునూరి మనోహర్
- జాతీయ కార్యదర్శి లింగాల ఇమ్మానియేల్







**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ ని అవమానించినందుకు అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు పసునూరి మనోహర్ జాతీయ కార్యదర్శి.. లింగాల ఇమ్మానియేల్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. శనివారం డీజిల్ కాలనీ చౌరస్తా 47 వ డివిజన్ లో జరిగిన సమావేశంలో ఎస్ సి ఆర్ పి ఎస్ జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ రాష్ట్ర నాయకులు లింగాల ఇమ్మానియేల్ మాట్లాడుతూ.. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి భారత రాజ్యాంగాన్ని అమలు చేసే పదవిలో ఉండి భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి అందించిన మహాను భావుడిని, నిండు పార్లమెంటులో అవమానించడం అమిత్ షాకు తగదన్నారు. అంబేద్కర్ పెట్టిన బిక్ష వల్లనే ఎంపీగా గెలిచి గత పది సంవత్సరాలుగా మంత్రి పదవి హోదాలో కొనసాగుతున్నడని, రాజ్యాంగం గురించి తెలియని వ్యక్తి కాదు అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే ఎన్నికలలో గెలిచి మంత్రి పదవిని చేపట్టాడని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్ళుటలో కేంద్ర ప్రభుత్వము విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వము మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయుట కొరకే అంబేద్కర్ ను అవమానిస్తూ రాజ్యాంగాన్ని కాలరాయాలను అనుకుంటున్న దానికి విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పసునూరి మనోహర్, లింగాల ఇమ్మానియేల్, బొడ్డు దేవయ్య, బట్టు సమోదర్ , రాజారపు యాదగిరి,రామగిరి శ్రీనివాస్, కొండ తిరుపతి, బొబ్బిలి రవి, రాజారపు మల్లేష్, రాజారపు క్రాంతి, కవ్వంపల్లి మోహన్ రావు ,గాదె సామేలు, మల్లయ్య, మాధవరెడ్డి ,ధనరాజ్ పొలిమేర గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయాలని ఆమరణ దీక్ష చేస్తాం

- ప్రభుత్వం స్పందించి రైతులందరికి రుణమాఫీ చేయాలి
- కురవి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసిన రైతులు
- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత







**కురవి, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం స్పందించి 2025 జనవరి 26 వరకు రూ. 2 లక్షల లోపు ఉన్న రైతులందరికి పంట రుణమాఫీ చేయాలని లేదంటే ఫిబ్రవరి మొదటి వారం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతు ఆమరణ నిరహార దీక్ష చేస్తామని రైతు బేతమళ్ళ సహాదేవ్ ప్రకటించారు. ప్రభుత్వం రైతులందరికి పంట రుణమాఫీ చేయాలని కోరుతూ.., కురవి మండల కేంద్రంలో చేపట్టిన రైతు కన్నీటి దీక్ష శనివారానికి 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రైతులు బేతమళ్ళ సహాదేవ్, భూక్య మంగీలాల్ నాయక్, మిర్యాల శ్రీనివాస్, నూతక్కి సాంబశివరావు లు కురవి శ్రీ వీరభద్రస్వామి ఆలయ సెంటర్ నుండి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలని కోరారు. స్పందించిన అదనపు కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ పాదయాత్రకు టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్ శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు కుర్ర మహేష్, బిఆరెస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందులాలు, సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, గిరిజన వికలాంగుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాందాస్ నాయక్, ఎన్ పి ఆర్ డి మాజీ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాజా, పలువురు రైతులు, జర్నలిస్ట్ లు సంఘీభావం తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.., తెలంగాణ ప్రభుత్వం రూ. 2 లక్షల లోపు ఉన్న రైతులందరికి రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు పంట రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట రుణమాఫీ డిసెంబర్ లోపు రైతులందరికి రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఇలా అనేక ఆంక్షలు విధిస్తూ రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. విడుతల పేరుతో రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్తారని, ఎద్దు ఏడ్చినా వ్యవసాయం.., రైతు ఏడ్చినా రాజ్యం ఎన్నటికీ నిలువదని అన్నారు. ప్రజాపాలన అంటూనే కనీసం లక్షలోపు ఉన్న రైతులకు మాఫీ కాలేదంటే ఇంకెవ్వరికి రుణమాఫీ చేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రైతులందరికి రుణమాఫీ చేయాలని లేదంటే రైతులు చెప్పినట్లుగా వచ్చే ఫిబ్రవరి మొదటి వారంలో కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ఆమరణ దీక్షకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా సంఘాల నాయకులు, పలు పార్టీల నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

# ఘనంగా మానేరు అనంతరెడ్డి జన్మదిన వేడుకలు...




**కరీంనగర్, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్, జగిత్యాలలోని మానేరు విద్యాసంస్థల, వ్యవస్థాపకులు, చైర్మన్ కడారి అనంతరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఉదయం విద్యాసంస్థలలో అనంతరెడ్డి చిన్నారి విద్యార్థులతో కలిసి కేక్ ను కట్ చేశారు. అదే విధంగా శాతవాహన లయన్స్ క్లబ్ శాతవాహన , ఒలంపిక్ సంఘం, పలు క్రీడా సంఘాల ఆధ్వర్యంలో అనంతరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పుష్పగుచ్ఛాన్నిచ్చి, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ చెన్నమనేని రామ్ మోహన్ రావు, కోశాధికారి లయన్ పచ్చునూరి సురేందర్, రీజియన్ సెక్రటరీ లయన్ కోట సత్యం, లయన్ చిలగాని తిరుపతి, లయన్ చొల్లేటి బుచ్చిరెడ్డి, ఒలంపిక్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర రెజ్లింగ్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డితో పాటు క్రీడా సంఘాల భాద్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆహారోత్సవ వేడుక

**ఖానాపూరం, డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** అశోక్ నగర్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి డి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరైనారు పాఠశాలలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించినందుకు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన సహకార భావం ఐకమత్యం విద్యార్థులలో పెంపొందుతుందని తెలిపారు . ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె . నరసింహులు మాట్లాడుతూ విద్యార్థుల పెరుగుదల ఎదుగుదల కు పోషకాలతో కూడిన ఆహారం చాలా అవసరమని మరియు అది సహజసిద్ధమైనదిగా ఉండాలని అలాంటి సహజసిద్ధమైన పోషకాహారం అమృతంతో సమానమని తెలుపుతూ అలాంటి ఆహారాన్ని పిల్లలకు అందించాలని తల్లిదండ్రులకు సూచించారు నేడు పిల్లలు జంక్ ఫుడ్ తింటూ చిన్నతనంలోనే అనేక అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారని కావున తల్లిదండ్రులు ఎప్పుడు పిల్లలను జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచుతూ సమతల ఆహారాన్ని అందించాలని కూడా తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలాజీ,రజిత దేవి ,సాంబయ్య ,రాజు నాయక్ ,రజిత జగ్గయ్య ,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు



**చిట్యాల, డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో ముందస్తుగా గణిత శాస్త్ర పితామహుడుగా ఉన్న శ్రీనివాస రామానుజన్ అయ్యం గారు జన్మదినోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నీలం రవీందర్ మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ ఒకరని చిన్నప్పటినుండే గణిత శాస్త్రం అంటే అమితమైన ప్రేమ అభిమానం ఇష్టమని గణిత శాస్త్ర పరిశోధనలలో కీలకంగా వ్యవహరించారని అన్నారు ఈయన డిసెంబర్ 22 1887 వ సంవత్సరంలో జన్మించాడు భారతదేశంలో ప్రఖ్యాత పేరు గడించారు అందుకనే అనేక రకమైన పురస్కారాలు సత్కారాలు అందుకున్నారు చిన్నతనం నుండే పట్టుదల క్రమశిక్షణ కాంక్ష ఆకాంక్ష అనేవి గణితం పైన బలంగా ఉండేవి అందుకే డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వాసాల వెంకటేశ్వర్లు ధనలక్ష్మి,శివ సమీరా, ఆయేషా, వాణి, జోష్ణ , శ్రీలత, ప్రసన్న, ఎండి కలీం పాష, రామస్వామి, శ్రీకాంత్ ,వేల్పుల భాస్కర్, పుట్ట రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డు అందుకున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్...

- గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల






**కరీంనగర్, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆసియా టు డే ఇండియా సంస్థ వైద్యరంగంలో ఉత్తమ అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్‌కు ప్రతి సంవత్సరం అందజేసే ప్రైడ్ ఆఫ్ ది నేషన్ అవార్డును కరీంనగర్‌లోని శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌కు 2024 సంవత్సరానికిగాను లభించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఆ సంస్థ నిర్వహించగా శ్రీసాయి లైఫ్‌లైన్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ చైర్మెన్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ చిట్టుమల్ల, మాజీ మంత్రి, బీజేపీ నాయకులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సమక్షంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. వైద్యరంగంలో ఆధునిక చికిత్సలని ముఖ్యంగా మినిమల్ ఇన్వాసీవ్ సర్జరీ (లాపరోస్కోపిక్, లేజర్ సర్జరీ) ని మారుమూల ప్రాంతంలోని పేద ప్రజలకు ప్రదీప్‌కుమార్ అందిచడం అభినందనీయమని ఈ సందర్భంగా గవర్నర్ ఆయనను అభినందించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ముఖ్య కార్యానిర్వాహణాధికారి డాక్టర్. కంచన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్.నాగపురి రాజమౌళి గౌడ్



**చిట్యాల, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను కడప గడపకు తీసుకెళ్లి వారికి తెలియజేయాలని చిట్యాల మండలంలోని గోపాలపూర్ గ్రామంలో బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది దానిలో భాగంగా నాగపురి రాజమౌళి గౌడ్ గారు విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి పథకాల్లో నరేంద్ర మోడీ గారి పథకాలే ఎక్కువగా ప్రజలకు చేరువయ్యా అని ప్రతి ఒక్కరూ నరేంద్ర మోడీ గారి పాలన సంతృప్తిగా ఉన్నారని వారికి మనం మన పథకాలను వివరించాల్సిన బాధ్యత మన పైన ఉన్నదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు పెళ్లి అనిల్ మాజీ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గొర్రె శేషి ఓబీసీ మూర్చ జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య శక్తి కేంద్ర ఇన్చార్జి సుద గాని శ్రీనివాస్ గౌడ్ ఎర్రబెల్లి సదానందం, చెన్నావెన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో కోదండరాం ప్రసంగం ఉద్యమకారుల్లో ఆనందం

- కోదండరాంకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల్లో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ ప్రకారం కోదండరాం నేతృత్వంలో కమిటీ వేసి త్వరలో ఉద్యమ కారులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తీపి కబురు అందించే అవకాశం ఉన్నదని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారని, ఎమ్మెల్సీ కోదండరాం ను కలిసిన తొలి దశ మలి దశ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు అన్నారు.

# కల్పనా దేవికి 'డాక్టరేట్'



**బయ్యారం, డిసెంబర్21(పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ పరిశోధక విద్యార్థిని గంగావత్.కల్పనా దేవి కి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కట్ల.రాజేందర్ డాక్టరేట్ ప్రకటించినట్లు శనివారం తెలిపారు.డాక్టర్ జి.కల్పనా దేవి "డెవలప్ మెంట్ ఆఫ్ న్యూ ఆక్సిజన్ అండ్ నైట్రోజన్ కంటయినింగ్ హెటిరో సైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ యాంటి ఇనమేటరీ యాక్టివిటి" అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు ఎ.సారంగపాణి పర్యవేక్షణలో పిహెచ్ డి పూర్తీ చేశారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన డాక్టర్ జి. కల్పనా దేవి ని తల్లిదండ్రులు గంగావత్ కాంతి, నాగ్యానాయక్ కష్టపడి స్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రభుత్వ స్కూల్స్,కాలేజిల్లో చదివించినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన కల్పనా దేవి ని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు, గ్రామస్థులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, తదితరులు అభినందించారు.

# వైద్య విధాన పరిషత్‌లో జూనియర్ అసిస్టెంట్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ వరకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వండి

- తెలంగాణ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జే అజయ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ ఎం శ్రీదేవిలకు విజ్ఞప్తి





**హైదరాబాద్, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఏవో లకు వెంటనే అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ వైద్య విధాన పరిషత్ జాయింట్ సెక్రటరీ ఎం శ్రీదేవి లకు తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శనివారం రోజు హైదరాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ కు రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. చాలా సంవత్సరాలుగా వైద్య విధాన పరిషత్తులో సుప్రింటెంట్లకు కూడా ఏవో ఖాళీగా ఉన్న పోస్టులలో వెంటనే సుప్రింటెంట్లకు ఏవో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ ఎం శ్రీదేవి వెంటనే చొరవ తీసుకొని ప్రమోషన్లు ఇవ్వడానికి మా వంతు కృషి చేస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు హామీ ఇచ్చారు. మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో డాక్టర్లకు మరియు స్టాఫ్ నర్స్ లకు ప్రతి ఒక్కరికి ప్రమోషన్లు ఇచ్చినప్పుడు అలాగే తెలంగాణ రాష్ట్రం లో వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ వరకు వెంటనే ప్రమో షన్లు కల్పించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారికి ఇచ్చిన రిప్రెసెంటేషన్లో విజ్ఞప్తి చేశారు.

# కలిసి కట్టుగా ముందుకెళదాం

- యాదవ సంఘం అడహాక్ కమిటీ గనవేని మల్లేష్ యాదవ్

**జగిత్యాల, డిసెంబరు 21(పిసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవులందరం కలిసి కట్టుగా ముందుకెళదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిర్రం ప్రకాష్ యాదవ్అన్నారు.జగిత్యాల మండలం గూర్రాజ్ పల్లి గ్రామంలో యాదవ సంఘ సభ్యులతో సమావేశం అయ్యి సభ్యత్వాలు సంఘ బలోపేతం యాదవుల ఐక్యత కోసం తీసుకోవలసిన కార్యాచరణ తదితర విషయాలు చర్చించారు. అనంతరం సంఘ సభ్యులు మొత్తం 76 మంది సభ్యులు సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు రాగ సభ్యత్వం తీసుకున్న సభ్యులకు సభ్యత్వరసీదులనుఅందించారు.ఈ కార్యక్రమంలోయాదవ సంఘం అడహాక్ కమిటీ మండల ఇంచార్జ్ బైరి మహేష్ యాదవ్, జుర్రు శ్రీనివాస్ యాదవ్, మోతుకు మహేష్ యాదవ్,మాజీ సర్పంచ్ జలందర్ యాదవ్ సంఘ సభ్యులు , లాలిచావుల గంగయ్య యాదవ్, బీనవేణి ఎల్లయ్య యాదవ్, జుర్రు కొమురయ్య యాదవ్, నెత్తెట్ల శివయ్య యాదవ్,జంగిలి గోవర్ధన్ యాదవ్, జుర్రు మహేష్ యాదవ్,సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, లింగయ్య యాదవ్ కొమురయ్య యాదవ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# శాతవాహన యూనివర్సిటీ పీహెచ్‌డి నోటిఫికేషన్ విడుదల



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** గత మూడు సంవత్సరాల నుంచి యూనివర్సిటీలో ఎలాంటి పీహెచ్ డి నోటఫికేషన్ ఇవ్వని కారణంగా వేల మంది విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఇటీవల జేఏసీ ఛైర్మన్ చెన్నమల్ల చైతన్య ఆధ్వర్యంలో వీసీ దృష్టికి తీసుకెళ్ళారు. శనివారం వీసీ ఉమేష్ కుమార్ పీహెచ్ డి నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల జేఏసీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. వీసీకి జేఏసీ ఎల్లప్పుడూ రుణపడిఉంటుందనిపుష్పగుచ్ఛంఅందజేసికృతజ్ఞతలు తెలిపారు.

# గణితం పట్ల మక్కువ పెంచుకోవాలి, మేధాశక్తి పెరుగుతుంది

- ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్






**వెల్గటూర్,డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాలలో జాతీయ గణిత ఉత్సవాలను ఘనంగా ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారంనిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గణితంలో ముందంజ ఉండాలని గరితం నేర్చుకుంటే ప్రతి విషయం తొందరగా ఆలోచించి శక్తి పెరుగుతుందని, గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలు గణిత శాస్త్ర అధ్యాపకులు ప్రశాంత్ ఐలయ్య పిల్లలకు వివరించారు. ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ జయంతి



**జగిత్యాల,డిసెంబర్21(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ జగిత్యాలలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల కు గణిత ప్రశ్నలతో కూడిన క్విజ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. అనంతరం రామానుజన్ నెంబర్ 1729 ను విద్యార్థులు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. రామానుజన్ ఉపాధ్యాయులు రజాక్. సత్యనారాయణ. బోనగిరి దేవయ్య. రాజేందర్. జయశ్రీ కమలాకర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. ఉమేర.తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి దర్శించుకున్న సినీ దర్శకుడు పైడిపల్లి వంశీ

**జగిత్యాల, డిసెంబర్ 21(పిసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలంశ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి విచ్చేసి అంజన్న ను ప్రముఖ సినీ దర్శకుడు పైడిపల్లి వంశీ శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానిక "విచ్చేస" దర్శించుకున్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి ప్రసాదంఅందజేశారు ఆలయ అధికారులు వారిని స్వామి వారి పేశ వస్త్రం శాలువా తోసత్కరించారు. మేనేని రాజనర్సింగరావు పాక్స్ చైర్మన్ కొడిమ్యాల పలువురు స్థానికులు పాల్గొన్నారు.



# మొక్క జొన్నలో 'జీరో టిల్లేజ్'తో అధిక లాభాలు

● రైతులకు బోనస్ పడలేదని అధైర్య పడవద్దు: ఏడిఏ శ్రీనివాస్





**బయ్యారం, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్, మహబూబాబాద్ వ్యవసాయ డివిజనల్ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారమే కొనుగోలు నిర్వహించడం జరుగుతుందని,రైతులు అమ్ముకున్న ధాన్యానికి ఎం.ఎస్.పి రేటుతో పాటు తెలంగాణ ప్రభుత్వం క్వింటాలకు రూ.500 బోనస్ రైతులకు తప్పకుండా వస్తుందని,ఎవరు అధైర్య పడవద్దని,ఆలస్యమైన ఆందోళన అవసరం లేదని రైతులను కోరారు.అదే విధంగా మండలంలోని కొత్తపేట గంధంపల్లి, రామచంద్రాపురం, ఉప్పలపాడు పంచాయతీ పరిధిలలో మధీనా , కర్షక,శ్రీరామ ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎ.డి.ఎ మాట్లాడుతూ ఫెర్టిలైజర్ షాపులలో ఎమ్.ఆర్.పి కంటే అధిక రేట్లకు ఎరువులు,పురుగు మందులు రైతులకు విక్రయాలు చేపడితే, చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బయ్యారం, శోక్ల తండా, బాల్య తండా గ్రామాలలో జీరో టిల్లేజ్ మొక్కజొన్న విత్తే విధానం ను పరిశీలించారు.మండలంలో ఖరీఫ్ పంటలో వరి కోసిన తర్వాత, నీటి వనరులు ఉన్న రైతులు దుక్కి దున్నకుండా దుక్కి తడిపి మొక్కజొన్న విత్తనాలను తాళ్ల సహాయంతో సాళ్ళ పద్ధతిలో విత్తు కున్నట్లయితే రైతులకు పెట్టుబడి తగ్గి ,అధిక దిగుబడి సాధించవచ్చని , రైతులు దీనిని ఆచరించి అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ నాయక్,విస్తరణ అధికారులు, రైతులు,తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులకు వెబ్, గ్రాఫిక్ డిజైనింగ్, ఫైర్, సేఫ్టీ కోర్స్‌లలో ఉచిత శిక్షణ, ఉపాధి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులకు వెబ్ , గ్రాఫిక్ డిజైనింగ్ మరియు ఫైర్ ,సేఫ్టీ కోర్స్ లలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించుట కొరకు కరీంనగర్ జిల్లాలోని మైనారిటీస్ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. వయసు-18-35 సంవత్సరాల లోపు వుండి. వార్షిక ఆదాయం: గ్రామీణ ప్రాంతం: 1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతం: 2.00 లక్షల లోపు, ఇంటర్మీడియట్ ,పైన చదివిన వారు అర్హులు, కలెక్టర్ ఆఫీసులోని మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయము కరీంనగర్ నందు జనవరి 20 వ తేదీలోపు సమర్పించాలని చెప్పారు.ం

## పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామంలో పాలకుర్తిలోని దేవాదుల భూ నిర్వాసితులకు ప్యాకేజ్ (6) ద్వారా నిధుల మంజూరు

● ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ ప్రతినిధి, డిసెంబర్ 21 (పిసీడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గంలోని 250 మంది దేవాదుల భూ నిర్వాసితులకు నష్టపరిహారంగా మంజూరైన 11 కోట్ల 40 లక్షల రూ న్యాయపరంగా శనివారం పంపిణీ చేసినారు. ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాకుండావారి జీవనోన్నతికి అవసరమైన అన్ని విధాల సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రసంగిస్తూ దేవాదుల ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయి. అయితే ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవితోపాధి నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించటం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం అవకాశాలు, మరియు సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుంది అని అన్నారు.ఈ ప్యాకేజ్ (6) ద్వారా పారదర్శక విధానం ద్వారా నిధుల పంపిణీ జరుగుతుందని, ప్రతి నాయమైన వ్యక్తికి ఇది ఉపయోగకరమవుతుందని చెప్పారు. భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన కీలక కార్యక్రమం న్యాయబద్ధతతో కూడిన అభివృద్ధి పునాది వేస్తుందని వారు స్పష్టం చేశారు.. భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని, నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలియజేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తి కలిగించే కార్యక్రమమని అభివర్ణించారు.ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయపడతామని హామీ ఇచ్చారు. భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ అసలు లక్ష్యం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూరు RDO, ఇరిగేషన్ EE, AEలు, ఎంపీడీఓ, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ధరావత్ సురేష్ నాయిక్, సంచు సంతోష్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రంగు మురళి, డైరెక్టర్లు మన్మోహన్ రెడ్డి, పూర్ణ చందర్, గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాసాల ప్రభాకర్, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు..



# మహిళ సాధికారత ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకం



**జగిత్యాల, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాలరూరల్ లక్షిపూర్ గ్రామం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ సందర్భంగా, పేరెంట్స్ కి, పిల్లలకు అవగాహన సదస్స నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి, భేటీ బచావో బేటి పడావో పథకం గురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి, మొబైల్ మరియు సోషల్ మీడియా దుష్ప్రభావం గురించి, బాల్యవివాహాల నిషేధ చట్టం మరియు మహిళ రక్షణ చట్టాల గురించి వివరించడం జరిగింది, హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది,100,112,181,14567,1098,1930సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ ,సీనియర్ సిటిజన్స్ గురించి సైబర్ క్రైమ్ గురించి దాని వల్ల జరిగే నేరాల గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం టీం స్వప్న,గౌతమి,హేమ,హెడ్ మాస్టర్ శ్రీమతి సరోజన ఉపాధ్యాయ బృందం,పేరెంట్స్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ధర్మపురి పట్టణానికి ఎస్.టి.పి. నిర్మాణానికి 17 కోట్లు పరిపాలన అనుమతులు కోసం...

● వేములవాడ, కొండగట్టు, ధర్మపురి,కోటిలింగాల యాత్రిక కార్డియార్ ఏర్పాటు చేయాలని వినతి ● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శనివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధర్మపురి మురుగు నీరు గోదావరిలో కలవకుండా మురుగునీటి శుద్ధి కర్మాగార ఎస్.టి.పి. నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో మురుగు నీటి శుద్ధి కర్మాగారం ఎస్.టి.పి.అందుబాటులో లేకపోవడంతో సైడ్‌డ్రెయిన్‌ల నుండి డ్రైనేజీ నీరు నేరుగా పవిత్ర గోదావరి నది పుష్కరఘాట్‌ల వద్ద నీరు కలుషితమై దుర్వాసన వస్తుంది దీని కారణంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు చాలా అసౌకర్యం కలుగుతుందని,కాబట్టి ఎస్.టి.పి నిర్మాణానికి 17 కోట్ల రూపాయల మంజూరుకు పరిపాలన అనుమతులు ఇవ్వాలని,అదే విధంగా వేములవాడ,కొండగట్టు,ధర్మపురి,కోటిలింగాల పుణ్య క్షేత్రాలను కలుపుతూ టూరిజం కారిడార్ ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అని ఒక ప్రకటనలో తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయాలపై సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

# ఓరియంట్ సిమెంట్ దేవాపూర్‌లో 24 గంటల దీక్షను విజయవంతం చేయండి

● పర్మినెంట్ వర్కర్స్, లోకల్ యూనియన్ తో కలిసి మాజీ ఎమ్మెల్సీ ,మాజీ ఓరియంట్ కార్మికుల నాయకుడు సభాపట్ రాములు నాయక్ ఒకరోజు దీక్షలో కూర్చున్నారు.

**కాసిపేట మండల ప్రతినిధి, డిసెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ కార్మికులారా పర్మినెంట్, కాంట్రాక్టు, లోడింగ్ మరియు ఈ ప్రాంత ప్రజలారా, స్థానిక వ్యాపారులారా హక్కుల రక్షణ కోసం అభివృద్ధి కోసం అందరూ ఏకంకండి. పదో తేదీ అక్టోబర్ రోజున వచ్చిన వార్తలలో ఓరియంట్ సిమెంట్ కర్మాగారం అదా నీ చేతిలోకి వెళుతుందనే వార్త చూసి కార్మికుల్లో స్థానిక ప్రజల్లో చిరు వ్యాపారాల్లో సమస్యలను లే వదీసింది. ఓరియంట్ సిమెంట్ కర్మాగారాన్ని యాజమాన్యం అమ్ముకోవటం మానుకొని వారే ఉత్పత్తులను కొనసాగించాలని అన్నారు .ఈనెల 24వ తేదీ ఉదయం 9 గంటల నుండి 25వ తేదీ ఉదయం 9 గంటల వరకు ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్ అధ్యక్షులు ఎస్ రాము నాయక్ ఈ -28 31 పై విషయాల కొరకు 24 గంటల దీక్ష కొనసాగిస్తున్నారని వారికి మద్దతుగా స్థానిక అనుబంధ యూనియన్ స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ, గ్రామ, మండలా, నియోజకవర్గ ప్రజలు ప్రజా సంఘాలు ,మేధావులు, ఉద్యమకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని ఈ ఒక్క 24 గంటల దీక్షను విజయవంతం చేయాలని కోరుతున్నారు. వారు చేస్తున్న డిమాండ్లలో సీ కే బిర్లా యాజమాన్యం ఆదాని గ్రూపుకు అమ్మకం చేస్తున్న క్రమంలో స్థానిక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.ఎ నాలుగో ప్లాంట్ విచారణలో భాగంగా 4000 ఉద్యోగ అవకాశాలుయాజమాన్యం ఇస్తానని చెప్పిన క్రమంలో ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ చేయాలి.ఐ భూములు కోల్పోయిన వారికి హైకోర్టు ఉత్తర్వులు అమలు చేస్తున్న పర్మినెంట్ ఉద్యోగాలు కల్పిస్తూ నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.





## రైతులకు సేంద్రియ ఎరువులు జీవన ఎరువులు గురించి అవగాహన సదస్సు

**రామడుగు, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యు న్యూస్):** రామడుగు మండలం లోని వెంకటరావుపల్లి గ్రామంలో పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి.మానవజంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ పోరండ్ల శివ సాయి పెర్కొన్నాడు. జిల్లా పెద్దపల్లి గ్రా జూలపల్లి .ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు.సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6 వంటి ఉత్పత్తుల గురించి చొప్పదండి %వాూా% కంపెనీ సేల్స్ ఆఫీసర్ సురేష్ %వీణూ% శివ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న హెడ్ కానిస్టేబుల్



**కాజీపేట, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి. జయరాజు, ప్రతి పండుగకు కానుకగా ప్రతినెల ఒక బీద కుటుంబానికి నెలకు సరిపడా బియ్యము, కిరాణం సామాను ఇవ్వడం ఆయనకు ఆనవాయితీ అదే క్రమంలో డిసెంబర్ 25 క్రిస్మస్ పండగ పురస్కరించుకొని ఒక బీద క్రిస్టి యన్ ఒంటరి మహిళ అయిన., శ్రీరామోజు. నాగమణి (60) తన భర్త కీ,,శే,,రామన్న ఎంఎన్ఆర్‌నగర్ మడికొండ గ్రామంలో అందించడం జరిగింది. ఈ విధంగా ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటే కొంతవరకైనా పేదరికాన్ని అరికట్టవచ్చని ఆయన అన్నారు.

## జగిత్యాలలో గంజాయి పట్టుకున్న పోలీసులు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యు న్యూస్):** జగిత్యాల జిల్లాపట్టణంలోని రాజీవ్ బైపాస్ చౌరస్తా వద్దగంజాయివిక్రయిస్తున్న జగిత్యాలకు చెందిన ఉదయ్, ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం, పిప్రి గ్రామానికి చెందిన జనకరావ్ లను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు... జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారువారి వద్ద 2270 గ్రాముల గంజాయి స్వాదీనం చేసుకున్నామన్నారు.



# కరీంనగర్ స్మార్ట్ సిటీగా కనిపిస్తుందా..! గుండె మీద చేయి వేసుకుని చెప్పండి

- అధికారుల నిర్లక్ష్యం తో స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాలపరమైంది... పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి.
- స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎప్పుడైనా కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా.
- మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ంంచి ఆలోచనతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేస్తే... పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయి అసలు



కరీంనగర్ స్మార్ట్ సిటీగా కన్పిస్తోందా మీ గుండె మీద చేయి వేసుకుని చెప్పండని కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ శనివారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు.. సమావేశంలో కార్పొరేటర్ శ్రీదేవి అనేక అంశాలను లేవనెత్తి మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాల పరమైందని, స్మార్ట్ సిటీ పనులన్నీ ఎక్కడిక్కడ ఆగిపోయాయన్నారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిధులు ఒకరేమో సీడీఎఫ్ నిధులంటారు. ఇంకొకరేమో స్మార్ట్ సిటీ ఫండ్స్ అంటారని, అసలు స్మార్ట్ సిటీ స్కీం కింద ఎన్ని నిధులు కేటాయించారు ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేశారు వాటి పురోగతి ఏమిటి పూర్తి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు అనేక వార్తలొచ్చాయని, బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే సీడీఎఫ్ నిధులు ఎన్ని మంజూరయ్యాయి వాటిని ఏయే పనులకు వినియోగించారు ఎంత ఖర్చు చేశారు. పూర్తి వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎన్నడైనా కరీంనగర్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు. ఇకనైనకార్పొరేటర్లకు బ్యాచ్ ల వారీగా స్మార్ట్ సిటీ, సీడీఎఫ్ నిధులు, పనుల పురోగతిపై ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# సీనియర్ వైద్యుణ్ని జిల్లా పాలనాదికారి విపరీత ఆరోపణలు మోపి అతన్ని సరెండర్ చేయడాన్ని మేము పూర్తిగా ఖండిస్తున్నాం

**జగిత్యాల,డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల లో ఓ సీనియర్ వైద్యున్ని జిల్లా పాలన అధికారి విపరీత ఆరోపణలు మోపి అతన్ని సరెండర్ చేయడాన్ని ఖండించారు.సదరు వైద్యులు ఆ పదవిని ఐచ్చికంగా తీసుకోలేదు.addl dmeలు సకాలంలో జరగకపోవడం తో ప్రభుత్వ ఇచ్చిన పదవిని భారంగా బావించకుండా చాలా సజావుగా ఇన్ని నాళ్ళుగా చాలా భాద్యత గా వ్యవహరించారు.సదరు వైద్యులు సంశ్లిష్ట సమయంలో నిజామాబాద్ఆసుపత్రిసూపరింటెండెంట్ గా వ్యవహరించి చాలా సమర్థంగాబాధ్యతలునెరవేర్చారు.ఇలాంటిసమర్థులనుప్రోత్సాహించాల్సింది పోయి ఇలా అవమాన పరచడం వ్యవస్థ కు ఏంత మాత్రం మంచిది కాదు ఇలాంటి చర్యలు గతంలో కొత్త గూడెం సూపరింటెండెంట్ జరిగింది.అది చివరకు వారి మరణానికి కారణం అయ్యిందిగతంలొ నర్సంపేట సీనియర్ వైద్యుల తో జిల్లా



పాలనాదికారి వ్యవహరించిన తీరు చాలా వివాదాస్పదం అయ్యిందిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైద్య కళాశాల భాద్యతకు కొంత మంది జిల్లా పాలనాదికారులు వ్యవహరించే తీరు తూట్లు పొడిచే విదంగా ఉంది.మనం పదవి లో తీసుకున్న నిర్ణయాలుఆహొదాతో తీసుకున్ననిర్ణయాలుగాపరిగణించాలి తప్ప



ఇలా వ్యక్తిగతంగా బాధ్యున్ని చేయడం వ్యవస్థ కు ఏంత మాత్రం మంచి పరిణామం కాదు. ఇలాంటి పలు చర్యలకు నిరసన గా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా నల్ల బ్యాడ్జులు దరించి విదులకు హాజరు కావాలని బోదనా వైద్యులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భోదనా వైద్యుల సంఘం కోరినారు.

# ధ్యానం, యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మెడీ టేషన్ ధ్యానం దినోత్సవం వేడుకలు సందర్భంగ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూశారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగానిర్వహించగల సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక ధ్యానం, యోగా అని వీటితో మానసిక, శారీరక ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అన్నారు.అంతర్జాతీయ మొదటి మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవను వేడుకలుఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూశాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం,యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల



అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం ధ్యానం ,యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు.అధికారులు సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని



అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు ఈ సందర్భంగా యోగ శిక్షకుల తో కలసి ఎస్పీ అధికారులు,సిబ్బంది ధ్యానం , యోగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్, రాములు, సి.ఐ శ్రీనివాస్ ,రామ్ నర్సింహారెడ్డి, అరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, ఆర్.ఐ రామక్రిష్ణ, వేణు ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ ఆదివారం (22/12/2024) రోజున తిమ్మాపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యం తో నిష్ణాతులైన డాక్టర్ల చే ఉచిత పరీక్షలు చేయబడును . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు మన ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పాల్గొనగలరు.ఈ సందర్భంగా శిబిరంలో జనరల్ , కీళ్లు మరియు ఎముకలు, గుండె, గ్యాస్ మరియు గైనిక్ సంబంధిత పరీక్షలు చేయబడును.అంతేకాకుండా ఈసిజి, 2D ఈకో పరీక్షలు చేయబడును . అవసరమైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి. స్థలం: యు.పి.ఎస్, పాఠశాల సమయం: ఉదయం 9 గం, నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు.




# తిమ్మాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా రాకేష్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బత్తుల రాకేష్ నియామకమయ్యారు.తిమ్మాపూర్ మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల నిర్వహకులు ముసుకు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలోఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ తాపాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది.గౌరవ అధ్యక్షులుగా ముసుకు లక్ష్మారెడ్డి(మహా న్యూస్), గౌరవ సలహాదారులుగా వేల్పుల రాజు (నమస్తే తెలంగాణ)అధ్యక్షునిగా బత్తుల రాకేష్(సాక్షి), ఉపాధ్యక్షులుగా నాగేల్లి ఆంజనేయులు(హెచ్ఎం టీవీ), ఎండి రహీముద్దీన్(బిగ్ టీవీ), ప్రధాన కార్యదర్శిగా బొట్టు శ్రీనివాస్(టీవీ 5), కోశాధికారిగా బెజ్జంకి ఆంజనేయులు(నవ తెలంగాణ), సంయుక్త కార్యదర్శులుగా కొంపెల్లి సతీష్(ఎన్ టీవీ), బొమ్మాడి శ్రీధర్ రెడ్డి(నమస్తే తెలంగాణ రూరల్), ప్రచార కార్యదర్శిగా జాప నాగరాజు(చురకలు), కార్యవర్గ సభ్యులుగా బొమ్మిడి విజయకుమార్(మన తెలంగాణ), గోనె విష్ణువర్ధన్(ఆంధ్ర ప్రభ), కొమ్మెర రాజి రెడ్డి(99టీవీ) ఏకగ్రీవంగాఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు ముసుకు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్ కుమార్(ప్రైమ్ 9 టీవీ) ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ మండలానికి చెందిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఇండ్ల స్థలాలు, సంక్షేమంతో పాటు సమస్యల పరిష్కారానికిఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తోపాటుస్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా యూనియన్ నాయకుల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.



# కరీంనగర్ మల్టీపర్పస్ పార్క్‌కు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టాలి

- మీటర్లు బిగించడంతో నల్ల ప్రెషర్ తగ్గింది
- తన ఇంటి ముందు సిసి రోడ్డు నిర్మాణానికి నాలుగు ఏండ్లుగా ఎందుకు పెండింగ్ లో పెట్టారు
- ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా విజ్ఞప్తి...



**కరీంనగర్, డిసెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలో నడిబొడ్డున నగరానికి తలమానికంగా ఇటీవలే ఆధునిక హంగులతో నిర్మించిన మల్టీపర్పస్ పార్క్ కు ప్రముఖ శాస్త్రవేత్త మిస్సైల్ మ్యాన్ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెట్టాలని ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ సభ్యురాలు రాఫియా సుల్తానా విజ్ఞప్తి చేశారు. శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆమె పలు సమస్యలపై గలమెత్తారు. మల్టీపర్పస్ పార్క్ కు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును పెడితే అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉంటుందన్నారు, హౌసింగ్ బోర్డు కాలనీ నీటి ట్యాంక్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద నల్లాలకు మీటర్లు బిగించే పథకం విఫలమైందని నల్లాలకు మీటర్లు బిగించడంతో నల్లా ప్రెషర్ తగ్గిపోయి తీవ్ర ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారని నల్ల ప్రెషర్ను పెంచాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో వీరబాల దివాస్



**వరంగల్ జిల్లా, డిసెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన 32 డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోట టు బీరన్న కుంట అంగన్వాడి కేంద్రం నందు వీర బాల దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి కేంద్ర పర్యవేక్షణ చైర్ పర్సన్ అయిన కార్పొరేటర్ పల్లం పద్మ పాల్గొని అంగన్వాడీ కేంద్రానికి మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల్ని తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య నేర్పించడం పిల్లలకి పౌష్టికాహారం ,స్నాక్స్, గుడ్లు అందించి వారి ఆరోగ్యానికి మానసిక శారీరక అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు తోడ్పడుతున్నాయని తెలిపారు. సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ.... అంగన్వాడి కేంద్రంలో ఆట,పాట ,కథలు, సంభాషణ, మంచి అలవాట్లు ,సృజనాత్మకత, బడికి సంసిద్ధత, సైన్స్ అనుభవాలు మొదలగున్నవి కార్యక్రమాలు నిపుణులు సూచించబడిన ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది అని అంగన్వాడీ టీచర్లు తప్పకుండా ప్రీస్కూల్ సిలబస్ ప్రకారము సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని , ప్రీ స్కూల్ నిర్వహణ ఒక ఉద్యమంలా చేపట్టాలని అంగన్వాడి టీచర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు అశ్విని ,శైలజ, అస్మ ,సౌజన్య, ఉష అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, సరిత ఆయా పద్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు